

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
బుధవారం
11-9-2024
పేజీలు 4


# పడకేసిన నగరం

**ప్రతీ ఇంటా ఇద్దరు మంచంలోనే... - మరో ఇద్దరు ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షణాలు - ఆస్పత్రుల చుట్టూ క్యూ కడుతున్న నగర వాసులు - సర్కారు దవాఖాలకు ఎగబడుతున్న రోగులు - గత 10 రోజులుగా వదలని ముసురు - జిల్లాలోనూ పెరుగుతున్న ఫ్లూ జ్వరాలు**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్ :**

నిత్యం ఎంతో ఉత్సాహంగా కనిపించే నగర వాసులకు సుస్తీ చేసింది. ప్రతి ఇంట్లోనూ ఇద్దరు..ముగ్గురు మంచాన పడ్డారు. వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా నగర వ్యాప్తంగా వైరల్ ఫీవర్లు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఒళ్లు నొప్పులు...తీవ్ర జ్వరం...జలుబు...వాంతులు.. విరోచనాలతో బాధపడే వారి సంఖ్య నమోదవుతున్నప్పటికీ మందులు వాడినా తగ్గకపోవడం ఇప్పుడు ఆందోళన కలిగిస్తున్న అంశం. గత కొద్ది రోజులుగా తరచుగా ముసుర్లు విశాఖను తాకుతున్నాయి. ఈ వర్షాల ధాటికి నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. ఆ మురుగు నీటిని ఎలాగోలా బయటకు పంపించినా క్రిమి కీటకాల వృద్ధితో దోమలు..ఈగలు పెరుగుతున్నాయి. వాటి కారణంగానే నగరంలో వైరల్ ఫీవర్లు విజృంభిస్తున్నాయి. సాధారణంగా జ్వరాలంటే కేజీహెచ్ ఆస్పత్రికే ఎక్కువ తాకిడి ఉంటాది. కానీ ఈ సారి జ్వర పీడితులంతా సమీప పట్టణ ఆరోగ్య కేంద్రాలకు తరలి వెళుతున్నారు. కానీ అక్కడ ఇచ్చే మందులను ఫ్లూ జ్వరాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో జ్వర బాధితుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.

**పెరుగుతున్న ఓపీ ..!**

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా పేర్గాంచిన కేజీహెచ్ ఆస్పత్రికి ఇటీవల కాలంలో రోగుల తాకిడి పెరిగింది. కొద్ది రోజులుగా జ్వరాలతో బాధ పడే వారి సంఖ్య గణనీయంగా పెరగడంతో విశాఖ నుంచే కాకుండా సమీప ప్రాంతాల నుంచి కూడా బాధితులు పెద్ద ఎత్తున నగరానికి తరలివస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లా వాసులతో పాటు ఒఢిశా, ఛత్తీస్ గఢ్, ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూడా ఓపీ రోగులు వస్తుండడంతో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగింది. అయితే యాప్ ద్వారా ఆన్‌లైన్‌లోనే ఓపీని నమోదు చేసుకోవాలని పెద్దాసుపత్రి వైద్యులు సూచిస్తుండడంతో గ్రామీణ ప్రాంత రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందరి వద్దా ఆండ్రాయిడ్ మొబైల్స్ లేకపోవడంతో ఓపీ దగ్గరే గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. తీరా వైద్యుల వద్దకు ఓపీ విభాగానికి వెళ్లే సరికి వారు సమయం అయిపోయిందని తర్వాత వారం రావాలని సూచిస్తుండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి నరకంలా కనిపిస్తోంది. అందుకే ఓపీ మిగతా 2లో

# దద్దరిల్లిన ఉక్కు పోరు

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపి.. -సెయిల్‌లో విలీనం చేయాలి -రాస్తారోకోలో అఖిలపక్ష నేతల డిమాండ్**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్ :**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం నిరసనలు వెల్లువెత్తాయి. విశాఖ ఉక్కును సెయిల్లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నేషనల్ హైవేను దిగ్బంధించారు. రోడ్డుపై బైఠాయించి కార్మికులు నిరసన చేపట్టడంతో కూర్మన్నపాలెంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. స్టీల్ప్లాంట్ను సెయిల్లో విలీనం చేస్తామని హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా కేంద్రం నిర్ణయం తీసు కోలేదని కార్మికుల మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆఫ్, సెయిల్ లో విలీనం చేయాలని అఖిలపక్ష ప్రజా కార్మిక మహిళ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. స్టీల్ప్లాంట్ పరిరక్షణకు మంగళవారం రాష్ట్రవ్యాప్త రాస్తారోకో పిలుపులో భాగంగా ఉదయం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జేఏసీ శిబిరం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్రదర్శనగా వెళ్లి అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయ కులు మీడియాతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్టీల్ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని, ప్లాంటేను పూర్వ స్థితికి తీసుకురావడానికి వర్కింగ్ మిగతా 2లో








# సముద్ర ఉత్పత్తుల పరిరక్షణపై అవగాహన




**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్**

సముద్రంలో అరుదైన మత్స్య జాతుల సంరక్షణపై సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ మత్స్యకారులకు అవగాహన కల్పించింది. ఏపీ మెకనైజిడ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ సదస్సులో ఐసీఏఆర్ -సీఎంఎఫ్ ఆర్ఐ విశాఖపట్నం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ జాయ్ కె కుర్ఘూ కుదాన్, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పి రంజన్ బెహరా, ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాల అధికారి మంగమ్మ పాల్గొని సముద్ర జాతుల పరిరక్షణపై తీసుకోవల్సిన జాగ్రత్తలను తెలిపారు. ముఖ్యంగా సముద్ర తాబేళ్లు, డాల్ఫిన్స్ వంటి వాటి సంరక్షణపై తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. సముద్రంలో జీవిస్తున్న అరుదైన మత్స్య సంపద అంతరించిపోకుండా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో రాష్ట్ర మరపడవల సంఘం అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు, ఉపాధ్యక్షులు గడిపిన పరశురాం, వాసుపల్లి రాజు, కెవిఫ్ రాజు, కార్యదర్శులు వి ఎల్లారావు, మున్నం బాలాజీ, కోలా ఎల్లయ్య, అమర కొండ, బొడ్డు అప్పన్న, కోశాధికారి చిన్న తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సెంట్రల్ జైలు వద్ద

# రౌడీషీటర్ హల్ చల్

**ఎస్కార్ట్ పోలీసులపై రౌడీ షీటర్ దురుసు ప్రవర్తన**



2లో

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కంట్రోల్ రూముల్లో శాశ్వత టోల్ ఫ్రీ నెంబర్ ఉండాలి -గ్రామాల్లో ఆపదమిత్ర బృందాలు ఏర్పాటు చేయాలి : రాష్ట్ర హెూం శాఖ మాత్యులు వంగలపూడి అనిత**



2లో

# నేను మోనార్క్‌ని.. నన్నెవరూ ఆపలేరు!

## విశాఖ సీపీ తీరుపై నేతల గుర్రు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్జీ అన్యాయాల్ని ధీటుగా ఎదుర్కొంటున్నారు. రాత్రనక, పగనలక నగర ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తున్నారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా క్షణాల్లో వాలిపోయి అధికార యంత్రాంగాన్ని హడలెత్తిస్తున్నారు. అయితే ఇదంతా విశాఖ రాజకీయ నేతలకు సహించడం లేదు. అదనపు డీజీ స్థాయిలో అర్ధరాత్రి వేళ కూడా నగరంలో తిరగడం మంచిదేనంటూనే తాము చెప్పిన మాటల్ని కూడా వినాలి కదా అంటూ పురాణం విప్పుతున్నారు. తాను చెప్పిన వారికి సీఐ పోస్టింగ్‌లు ఇవ్వకపోవడంతో ఇటీవల తన గన్‌మన్‌లను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సరెండర్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా డీజేలకు సంబంధించి నగరంలో అనుమతి లేదంటూ పోలీసులు హుకుం జారీ చేయడంతో నేతలు మండిపడుతున్నారు. ఏడాదికోమారు గణేష్ నవరాత్రులకు సంబరాలు జరుపుకొంటే పోలీసులకొచ్చిన నష్టమేంటంటూ సీరియస్ మిగతా 2లో

# నగరాభివృద్ధి మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలి

**విశాఖలోని పలు ప్రాజెక్టులపై సమీక్ష -వీఎంఆర్‌డీఏ సమావేశంలో విశాఖ ఎంపీ శ్రీభరత్**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్**

విశాఖ నగరాభివృద్ధిలో కీలకమైన వీఎంఆర్‌డీఏ ప్రాజెక్టులపై మంగళవారం అధికారులు కీలక సమావేశం నిర్వహించారు. సమావేశానికి విశాఖ ఎంపీ శ్రీభరత్ అధ్యక్షత వహించగా, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్ కె.విశ్వనాథన్ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక చర్చ జరిగింది. వీఎంఆర్‌డీఏ పార్క్ సమీపంలో రూ.7.80 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఓషన్ డెక్ ప్రాజెక్టుతో పాటు వైశాఖి జల ఉద్యానవనాన్ని రూ.40కోట్లతో పునరుద్ధరించే ప్రణాళికపై చర్చ జరిగింది. ఈ ప్రాజెక్టులో వినోద కేంద్రాలు, ఫుడ్ జోన్, డ్రైవ్-ఇన్ పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించనున్నారు. కైలాసగిరిలో నేచర్ కాటేజీలు, రివాల్వింగ్ రెస్టారెంట్, బీచ్ వ్యూ కేఫే వంటి ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టులు పర్యాటకుల్ని ఆకర్షించేలా రూపొందించాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. ఇంటర్నేషనల్ అమ్యూజ్‌మెంట్ పార్క్, అర్బన్ ఎంటర్‌టైన్‌మెంట్ జోన్, జగదాంబ జంక్షన్‌లో మల్టీ లెవల్ పార్కింగ్, ఐటీ సిటీ ప్రాజెక్ట్ లాంటి పనులకు సంబంధించి ఎంపీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ మిగతా 2లో

# 'విల్లూరి' వారి 'జనతా' గ్యారేజ్ !

**కార్పొరేటర్ భాస్కరరావు పుట్టిన రోజు వేడుకలకు రూ.10వేల చొప్పున వసూలు- వత్తడితో బెంబేల్ -రోడ్డుపైన వ్యాపారం కారణంగా ఆందోళనలో యజమానులు**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్ :**

జీవీఎంసీ 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు బరి తెగించారు. ఈ నెల 11న తన పుట్టిన రోజు నేపథ్యంలో 'జనతా బజార్' ఆధ్వర్యంలో వేడుకలు అదిరిపోవాలని ఆదేశిం చారు. గతేడాది ఫ్రూట్స్ మార్కెట్ పరిధిలో మాంచి రేంజిలో పండగ చేసిన భాస్కరరావు ఈ యేడాది జనతా మార్కెట్ దుకాణదారులంతా వేడుకలు నిర్వహించాలంటూ ఒత్తిడి తెచ్చారు. దీంతో సోమవారం అక్కడి వ్యాపారులంతా సమావేశమై ఏర్పాట్లకు సంబంధించి కార్యాచరణ రూపొందించారు. ఒక్కో యజమాని రూ.10వేల చొప్పున వసూలు చేసి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే, జనసేన సౌత్ ఇన్‌చార్జి, విల్లూరి భాస్కరరావులకు వేర్వేరుగా సన్మానం చేసేందుకు నిర్ణయించుకున్నారు. సంఘం మిగతా 2లో

# 'విమ్స్'లో ఆమెకు ప్రత్యేకం!

**ఆమె పేరు చెబితేనే బెంబేలెత్తిపోతున్న అధికారులు**



2లో

# ఉత్తరాంధ్ర వరదలపై హెూంమంత్రి సమీక్ష

**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్రలో సంభవించిన వరదలపై విశాఖ కలెక్టరేట్లో మంగళవారం ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత సమీక్షించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలు, చేపట్టిన సహాయక చర్యలపై విశాఖ, శ్రీకాకుళం, అనకాపల్లి, మన్యం, విజయ నగరం, ఏఎస్ఆర్ జిల్లాల కలెక్టర్లతో పాటు ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులతో ప్రభుత్వ ప్రాధాన్యాంశాలపై చర్చించారు. పంటనష్టం, గూడు కోల్పోయిన బాధితుల కోసం మిగతా 2లో



# పేద గిరిజనుడికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**అరకులోయ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల నివాసగృహం కోల్పోయిన పేద గిరిజనుడు నాగేశ్వరరావుకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా ఏకధాటిగా కురిసిన కుండపోత వానలకు గంజాయిగుడ గ్రామ నిరుపేద గిరిజనుడి నివాస గృహం గోడలు కూలిపోయాయని ఆయన తెలిపారు. ఇల్లు నేలమట్టం కావడంతో గిరిజనుడు నాగేశ్వరరావు భార్యాబిడ్డలతో వీధిపాలయ్యాడని, ఈ మేరకు ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకొని గిరిజన కుటుంబం తలదాచుకునేందుకు నూతన గృహం మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పేద గిరిజనుడి



కుటుంబాన్ని పరామర్శించి నేలమట్టమైన ఇంటిని పరిశీలించినట్లు ఆయన చెప్పారు. ఇల్లు కోల్పోయి వీధిన పడ్డ గిరిజనుడికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం సమర్పించనున్నట్లు పొద్దు. బాలదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ నాయకులు తాంగుల.హరి, కె.మగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

# సెజ్ బాధితుడు నారాయణరావుకు వైసీపీ అండ

## లక్ష రూపాయల చెక్ అందించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

సారవకోట మండలం మహాసింగి పంచాయతీకి చెందిన కొండాల నారాయణరావు ఇటీవల జరిగిన అచ్యుతాపురం సెజ్ ప్రమాదం తీవ్రంగా గాయపడ్డారు. ఇటువంటి కష్ట కాలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి 1 లక్ష రూపాయలను వైసీపీ పార్టీ తరపున అందించింది. మంగళవారం నాడు మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ లక్ష రూపాయల చెక్కును స్వయంగా వడ్లపూడి గ్రామానికి వెళ్లి బాదిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టకాలంలో ఎల్లప్పుడూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పార్టీ అధినేత ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం చేయడమే అందుకు ఉదాహరణ అని అన్నారు. ఆయనతోపాటు డి ఎల్ డి ఏ అధ్యక్షులు నక్క తులసి దాస్ , మాజీ సర్పంచులు పల్లి.కృష్ణ, యాళ్ళ శ్యామ్ సుందర్ , మహాశింగి సర్పంచ్ కురిటీ రంజిత్ , బుర్లె మనోహర్ , పారశెల్లి తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత గిరిజనులను ఆదుకున్న ఎమ్మెల్యే



**అరకులోయ, సెప్టెంబర్10, మేజర్‌న్యూస్:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన గిరిజనులను అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం ఆదుకున్నారు. మండలములోని మాడగడ గ్రామంలో కొంతమంది గిరిజనుల ఇళ్లల్లో వరద నీరు చేరి తీవ్ర నష్టం చేకూర్చింది. అంతేకాకుండా గిరిజనుల ఇళ్ల పరిసరాల్లో వరద నీటి ఉధృతికి కొట్టుకుపోయి వచ్చిన ఇసుక, మట్టి, చిన్న చితక రాళ్లు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి ఇబ్బందికర పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. దీంతో ఆ గ్రామ గిరిజనులు నానా అవస్థలు పడ్డారు. ఈ విషయాన్ని తెలుసుకున్న శాసనసభ్యుడు మాడగడ గ్రామాన్ని మంగళవారం సందర్శించి బాధిత గిరిజనులను పరామర్శించి తన సొంత సొమ్ముతో కొనుగోలు చేసిన నిత్యావసర సరుకులను అందజేసి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా మాడగడ గ్రామంలో డ్రైనేజీ నిర్మించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గిరిజనులకు హామీ ఇచ్చారు. అనంతరం కొత్తబల్లుగుడ పంచాయతీకి చెందిన పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం విలేకరులతో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో సంభవించిన ఆస్తి, ప్రాణ నష్టాలను గుర్తించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ పర్యటనలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి.అశోక్, కె. రామన్న, లక్ష్మణ్ కుమార్, బాలరాజు, నరసింహమూర్తి, స్వాబి.రామమూర్తి, నాగరాజు, జగ్గన్న తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు విరాళాలు సేకరించిన సిపిఐ

**పాలకొండ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

విజయవాడ వరద బాధితులకు సహాయార్థం సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా సమితి ఆధ్వర్యంలో పాలకొండ పట్టణంలో విరాళాల సేకరణ జరిగింది. పట్టణములో సిపిఐ చేపట్టిన విరాళాల సేకరణకు దాతల వారి స్థాయిని బట్టి సహాయం రూ.10,100/-అందించారు.రోడ్డును పోయే పాదాచార్యులు, చిన్నా, పెద్ద తేడా లేకుండా షాప్ యజమానులు,వ్యాపార వర్గాలు సాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధ రావు మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు తోటి ప్రజలను మానవత్వ దృక్పథంతో సహాయం అందించడం ద్వారా వారికి మనో నిబ్బరం కల్పించినట్టు అవుతుందని తెలిపారు. సహాయ కార్యదర్శి తోట జీవన్న మాట్లాడుతూ తుఫాన్లు కాలంలో సహజంగా ఇలాంటి ఘటన జరుగుతున్నప్పుడు మేమున్నాము అంటూ సహాయం అందించడం ద్వారా వారికి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చిన వారు అవుతాం అని తెలిపారు.తుఫానులు సమయములో ఉన్నపాలంగా నదులు,వాగులు పొంగి పొర్లడం సహజమని కానీ కొన్ని మానవ తప్పిదాలు వల్ల నేడు ఈ తప్పిదాలు రెట్టింపు అవుతున్నాయని దానికి ఉదాహరణ విజయవాడ ముంపుకు





గురవడం అని నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆక్రమణలు,అక్రమ కట్టడాలు ఇలాంటి విపత్కాల పరిస్థితుల్లో ప్రజలను మరింత అతలాకుతలం చేస్తాయని మరోసారి రుజువైందని అన్నారు. ఈ సమయంలో బాధితులను ఆదుకోవడం పౌరులుగా మన బాధ్యతని ఆయన సహాయ సహకారాలు అందిస్తున్న వారికి అప్పలనాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబిల్లి సూరయ్య, సమితి సభ్యులు పువ్వల ప్రసాదు, కే త్రినాధ, జి త్రినాధ, పార్టీ సభ్యులు మోహన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో ఘనంగా దసరా నవరాత్రులు

## ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

**పాలకొండ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని వేంచేసియున్న శ్రీ కోటదుర్గ అమ్మవారి దసరా నవరాత్రులు అందరి సహకారం తో ఘనంగా నిర్వహిద్దామని పాలకొండ శాసన సభ్యులు నిమ్మక జయ కృష్ణ అన్నారు. మంగళవారం శ్రీ కోట దుర్గ అమ్మవారి దేవస్థానంలో అక్టోబర్ 3 నుంచి12 తేది వరకు జరుగు దసరా నవరాత్రి మహోత్సవముల సమన్వయ



సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్, ఎంపీపీ బొమ్మాళి భాను , వెలమల మన్మధరావు , కోడెం విజయకుమార్, దుప్పాడ పాపినాయుడు, నీలాపు శ్రీనివాసరావు, తుమ్మగుంట శంకరరావు,కడగల రమణ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉత్తమ ఉపాధ్యాయునకు ఘన సన్మానం

**పాతపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాతపట్నం ఆదర్శ పాఠశాల వృక్షశాస్త్ర ఉపాధ్యాయుడు అప్పలరాజు బల్లెడ కు పాఠశాలలో ప్రిన్సిపాల్ కె.వి రత్నకుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు తులగాపు ప్రసాద్ రావు సన్మాన పత్రాన్ని రచిస్తే దాన్ని మురళి మాస్టారు విద్యార్థుల కు చదివి వినిపించారు. ప్రిన్సిపల్ రత్నకుమారి మాట్లాడుతూ అప్పలరాజు మాస్టారు సేవలు అనిర్వచనీయం అని త్వరలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని అప్పలరాజు మాస్టారు సేవలను కొనియాడి సత్కరించారు.

## పడకేసిన నగరం

(మొదటి పేజీ తరువాయి)

గణనీయంగా పెరుగుతున్నట్టు అంచనాలు కనిపిస్తున్నాయి. ఏ రోజు వచ్చిన రోగులు ఆ రోజు వైద్యులను కలసి చికిత్స చేయించుకుని వెళ్లిపోతే సమస్య ఉండేది కాదు. కానీ వాయిదాలు పడుతుండడంతో రోజు రోజుకూ ఓపీ రోగుల సంఖ్య పెరుగుతుండడంతో పాటు వేరే గత్యంతరం లేక &ప్రయివేటు వైద్య శాలలకు తరలిపోతున్నారు. సాధారణ రోజుల్లో 500 నుంచి 700 మంది ఓపీ రోగులుంటుంటే...వైరల్ ఫీవర్ల కారణంగా అదనంగా మరో రెండు మూడొందల మంది పెరిగారు. నగర వాసులు ఎక్కడికక్కడే పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స పొందుతున్నప్పటికీ అక్కడి వైద్యంకు జ్వరాలు తగ్గడం లేదని మళ్లీ కేజీహెచ్‌కు పరుగులు తీస్తున్నారు. ఈ కారణంగా కూడా ఓపీ పెరగడానికి కారణమవుతోంది.

### సీఆర్‌పీ టెస్టులకూ డిమాండ్...!

జ్వరాలు తగ్గడం లేదంటున్న రోగులకు ఈ సారి సీఆర్‌పీ టెస్టు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రక్తంలోని వైరస్ తీవ్రతను గుర్తించే ఈ టెస్టును ఇటీవల కాలంలో తరచుగా రోగులకు చేస్తున్నారు. గతంలో పలు టెస్టులు చేసే వైద్యులు తాజాగా సీ రియాక్టివ్ ప్రోటీన్ అనే ఈ సీఆర్‌పీ పరీక్ష ద్వారా రక్తంలో సీఆర్‌పీ నియంత్రించేందుకు అవసరమైన మందులును సూచిస్తున్నారు. మలేరియా..డెంగీ జ్వరాలతో పాటు వైరల్ జ్వరాలు వచ్చే రోగుల్లో సీఆర్‌పీ పరీక్షలు చేస్తున్నారు. ఈ పరీక్షల కోసం దయాగ్నస్టిక్స్ కేంద్రాల వద్ద రోగులు బారులు తీరుతున్నారు.

## దద్దరిల్లిన ఉక్కు పోరు

(మొదటి పేజీ తరువాయి)

క్యాపిటల్ కింద తక్షణమే పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్చేశారు. ఈ మేరకు కేంద్రంపై రాష్ట్రంలోని కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటను చంద్రబాబు, పవన్, పురందేశ్వర నిలబెట్టుకోవాలన్నారు. స్టీల్ ప్లాంట్ మీద ఆధారపడి ఎంతోమంది జీవనం సాగిస్తున్నారని, ముఖ్యంగా కార్మికులను రోడ్డుపై పడకుండా కాపాడాల్సిన భాధ్యత చంద్రబాబు, పవన్ పై ఉందని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కును పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చేసి, దానిని, సెయిల్ లో విలీనం చేస్తూ నిర్వాసితులని న్యాయం చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ర్యాలీగా వెళ్లిన ప్రజా మహిళా కార్మిక సంఘాల నేతలు, కార్మికులు, మహిళలు ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా బైకాయించి రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి కొంతమందిని అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది అనంతరం ఆందోళనకారులను పోలీసులు విడిచిపెట్టడంతో పరిస్థితి సర్దుమణిగింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా మహిళ కార్యదర్శి పి.మణి, మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి. కృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.కె. అచ్యుతరావు, అధ్యక్షుడు ఎం. మన్మదరావు, సహాయ కార్యదర్శి ఎస్.కె రహమాన్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం, అరిలోన జోన్ సీపీఎం సెక్రటరీ సరేంద్ర కుమార్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ, కార్యదర్శి వై సత్యవతి, పీవోడబ్లు జిల్లా కార్యదర్శి కె.ఎస్. వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రోహిడి, ఈపీఎఫయు జిల్లా అధ్యక్షుడు గణేశ్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

### స్టీల్ ప్లాంట్ వద్ద ఉద్రిక్తత..

కూర్మన్నపాలెం కూడలిలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ, నిర్వాసితుల రాస్తారోకోకు దిగడం, పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. విశాఖ ఉక్కును సెయిల్లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ నేషనల్ హైవేను దిగ్బంధించారు. రోడ్డుపై బైఠాయించి కార్మికులు నిరసన చేపట్టడంతో కూర్మన్నపాలెంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది కార్మిక సంఘాలతో పోలీసులు చర్చలు జరిపడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## నగరాభివృద్ధి మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

'ఈ ప్రాజెక్టులన్నీ నగరాభివృద్ధి, మౌళిక సదుపాయాల మెరుగుదలలో కీలక పాత్ర పోషించనున్నాయని, వీటిని సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయ డం మన ప్రాధాన్యత' అని పేర్కొన్నారు. అలాగే పారదర్శకత, వేగవంతమైన అమలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారుల్ని ఆదేశించారు. ప్రాజెక్టుల పురోగతిని నెలవారీ సమీక్షించాలని నిర్ణయించారు. నగర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాల్ని అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని శ్రీభరత్ అన్నారు.

## 'విల్లూరి' వారి

(మొదటి పేజీ తరువాయి)

పేరిట ఒక్కో దుకాణ యజమాని రూ.10వేల చొప్పున ఫోన్ పే చేస్తూ వస్తున్నారు. ఫ్రూట్స్ మార్కెట్‌నుంచి సీ హార్స్ జంక్షన్‌కు వెళ్లేదారిలో ఉన్న దుకాణాలన్నీ తమ సామగ్రిని దాదాపు రోడ్లమీదే ఉంచుతారు. కార్పొరేటర్ పుట్టిన రోజును ఘనంగా చేయకపోతే తమ వ్యాపారాలకు ముప్పు వాటిల్లుతుందని భావించి రూ.10వేలు కప్పం కట్టేందుకు దాదాపు అంతా ఒకే అనుకున్నట్టు తెలిసింది. విల్లూరి భాస్కరరావు మనకెంతో సాయం చేశారని, ఆ సాయాన్ని మరువకూడదని చెబుతూ జనతా బజార్ సంఘం నేతలు మాట్లా డిన ఆడియో కూడా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. అయితే సంఘం కార్యదర్శి మాత్రం రూ.10వేలు తానివ్వలేనని, నిరసనగా పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కమిటీ వాళ్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే అపవాదు వద్దంటూ సూచించారు.

## నేను మోనార్క్‌ని.. నన్నెవరూ ఆపలేరు!

(మొదటి పేజీ తరువాయి)

అవుతున్నారు. అంతేకాకుండా కొంతమంది ఈవెంట్ మేనేజర్ల ఆధ్వ ర్యంలో కార్మికులు మంగళవారం విశాఖ కలెక్టర్‌ను కలిసేందుకు ప్రయ త్నించారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా డీజేలు నిర్వహించే కార్మికుల పొట్టగొడు తున్నారని, గణేష్ నవరాత్రులకు డీజేల్ని అనుమతించకపోతే తామంతా ఏమైపోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నేతలంతా ఈ విషయాన్ని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి కూడా తీసుకు వెళ్లినట్టు సమాచారం. దీంతో ఆమె ఇదే విషయాన్ని సీపీ బగ్చీ దృష్టికి తీసుకు వెళ్లగా అందుకు సీపీ సున్నితంగా తిరస్కరించారని తెలిసింది. దీంతో సాక్ష్యాత్తూ మంత్రివర్యులు చెప్పినా సీపీ తన మాటే శాసనం అన్నట్టు వ్యవహరిస్తున్నారని, ఇలా అయితే కష్టమని, తాము జనం వేసిన ఓట్లతో నేతలమయ్యామని, కార్యకర్తలకు తాము పనులు చేయలేకపోతే బయట తిరగలేమని, ఈ విషయాన్ని కూటమి పెద్దల దృష్టికి తీసుకు వెళ్తామని హెచ్చరించినట్టు తెలిసింది. ఈ పరిస్థితులు ఎక్కడకు దారితీస్తాయో చూడాల్సిందే.

## ఉత్తరాంధ్ర వరదలపై హోంమంత్రి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ కలెక్టర్ ఎంఎన్ హరీంధర ప్రసాద్, జేసీ కె. మయూర్ అశోక్ ఆమెకు పుష్ప గుచ్చాలందజేసి సాదర స్వాగతం పలికారు. జిల్లా నుంచి భాగస్వామ్య మైన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి జాయింట్ పోలీస్ కమిషనర్ కె.పక్కిరప్ప, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, వీడియో సమావేశంలో ఆర్డీఓలు డి.హుస్సేన్ సాహెబ్.పి.భాస్కరరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, జీవిఎంసి, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మత్స్య, వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, ఏపీఈపిడిసిఎల్ ఆర్అండ్ బి, ఆర్.డబ్ల్యు.ఎస్, జిల్లా అగ్నిమాపక అధికారి, ఉప రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రకృతి అందాలకు నిలయం రైవాడ జలాశయం

## పైన కారు మబ్బుల హడావిడి -గట్టు కిందన పచ్చని పంట పొలాల హొయలు

**దేవరాపల్లి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్**



కొద్దిరోజుల క్రితం నీరు లేక వెలవెలబోయిన రైవాడ జలాశయం.. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కొత్త నీటితో కళకళలాడుతుంది. జలాశయం చుట్టూ కమ్ముకున్న కారు మబ్బులు కవాత్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. గట్టు దిగువున పచ్చని పంట పొలాలతో తివాచీ పరిచినట్లుగా కనిపిస్తూ ఇక్కడ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను అలరిస్తున్నాయి. రైవాడ జలాశయం పరిసర ప్రాంతం ఎన్నో ప్రకృతి అందాలకు నెలవుగా మారుతుంది.

# విశాఖ సెంట్రల్ జైలు వద్ద..

**ఆరిలోవ,సెప్టెంబర్ 10( మేజర్ న్యూస్ )**

విశాఖ సెంట్రల్ జైలు గేటు వద్ద రౌడీషీటర్ హల్చల్ చేశాడు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న గుర్రాల సాయి 34 అనే వ్యక్తి ఎస్కార్ట్ పోలీస్ అధికారులతో దురుసుగా ప్రవర్తించాడు. విశాఖపట్నం సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న రౌడీ షీటర్ ను కోర్టులో హాజరుపర్చడానికి తీసుకెళ్తున్న పోలీసులపై బూతులతో రెచ్చిపోయాడు. రేయ్ చెయ్ వదలాండ్రా నా కాళ్ళు లేస్తే ఒక్కొక్కడు తుళ్ళిపోతాడు అంటు షర్ట్ విప్పి తన బలాన్ని ప్రదర్శించాడు.తన వద్ద పోలీసులు రూ.20వేలు తీసుకున్నారని అవి నువ్వు ఇస్తావా అంటు వీడియో చిత్రీకరిస్తున్న వ్యక్తిపై గట్టిగా అరుస్తూ హంగామా చేశాడు. నలుగురు పోలీసులు అతడిని నిలువరించేందుకు ప్రయత్నించగా వారిపై తిరగబడ్డాడు.వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. తరచూ రౌడీషీటర్లు మత్తులకు అలవాటు పడిన బానిసలు పోలీసులపై తిరగబడిన సంఘటనలు ఈ మధ్యకాలంలో తరచూ జరుగుతున్నాయి. వీటన్నిటికీ ప్రధాన కారణం కొందరు వ్యక్తులు మత్తులకు బానిసలై వారి ఉనికిని తెలిపేందుకు ఇలాంటి సంఘటనలు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**అనకాపల్లి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్**

ప్రకృతి వైపరీత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తక్షణ సహాయక చర్యల్లో సమర్ధవంతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. గత 10 రోజులుగా కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలు, చేపట్టిన సహాయక చర్యలపై అనకాపల్లి, విశాఖ, శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, ఏఎస్ఆర్ జిల్లాల కలెక్టర్లు మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లతో విశాఖ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మంగళవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్షించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గత 15 రోజుల్లో రాష్ట్రంలో రెండు తుఫాన్లు వచ్చాయని, ఈ నెల 8,9 తేదీల్లో భారీ వర్షాలు కురిశాయని తెలిపారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఇందుకు జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో జిల్లా కలెక్టర్లు నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లాల్లోని జలాశయాల స్థితిగతులపై సమీక్షించాలని అన్నారు. ఎప్పటికప్పుడు రిజర్వాయర్ల గేట్లు పనితీరును పునఃసమీక్షించుకోవాలని, పనిచేయని, పాడైన గేట్లకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. వాటికి అవసరమైన అంచనాల నివేదికలను సమర్పించాలని కోరారు. నీటిపారుదల శాఖ అధికారులు ప్రతి సారి సర్వే చేసుకోవాలని, ఇందుకు జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలని తెలిపారు. అలాగే భారీ వర్షాల సమయంలో పొరుగు రాష్ట్రాల నుంచి ముందుగా సమాచారాన్ని సేకరించడం ద్వారా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లాల్లోని ముంపు, పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుంటుందని అన్నారు. ఇందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతికూల పరిస్థితిల్లో మత్స్యకారులు వేటకు వెళ్లకుండా నిరోధించడమే కాకుండా, రక్షణ సహాయక చర్యల్లో ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో పాటు మత్స్యకారుల బోట్లను కూడా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 5గురు సభ్యులతో ఆపదమిత్ర బృందాలను సిద్ధం చేసి, వారికి ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన సహాయక చర్యలపై తగిన శిక్షణను ఇవ్వడం ద్వారా ఆయా గ్రామాల్లో ముందస్తు రక్షణ చర్యలకు మరింత అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసే కంట్రోల్ రూములు శాశ్వత టోల్ ఫ్రీ, ల్యాండ్ లైన్ నెంబర్లను ఏర్పాటుచేయాలని, తద్వారా ప్రజలకు ఆయా నెంబర్లపై అవగాహన ఉంటుందన్నారు. పరివాహక, ముంపు ప్రాంతాలను ముందే గుర్తించి సహాయక చర్యలు చేపట్టడం ద్వారా వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఉంటుందని అన్నారు. సహాయక చర్యల్లో అలసత్వం వద్దని, జరిగిన నష్టాలను తెలుసుకున్నామని, పనులను త్వరలో పూర్తిచేయిస్తామని మంత్రి తెలిపారు. అనకాపల్లి జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో 6, 7, 8 తేదీలలో భారీ వర్షాలు కురిసాయని, జిల్లాల ఐదు ప్రధాన రిజర్వాయర్లు ఉండగా రైవాడ మినహా మిగిలిన రిజర్వాయర్ల ద్వారా నీరు విడుదల చేయడం జరుగుతుందని మంత్రికి వివరించారు. జిల్లాలో 40 ఇళ్లు దెబ్బతిన్నాయని, వాటిలో 36 పాక్షికంగా 4 పూర్తిగా దెబ్బతినడం జరిగిందన్నారు. రోడ్లు భవనాల శాఖకు సంబంధించి సుమారు 80 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నట్లుగా మంత్రికి వివరించారు. దెబ్బతిన్న కల్వర్టును ఈరోజు పునరుద్ధరించడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో విద్యుత్ శాఖకు సంబంధించి 33 కెవి ఫీడర్లకు ఎటువంటి నష్టం జరగలేదని, 11 కె.వి ఫీడర్లకు మాత్రం కొంతమేర నష్టం జరిగిందన్నారు. సుమారు 48 పోల్స్ వరకు దెబ్బతిన్నాయని వాటిని 24 గంటల్లో పునరుద్ధరిం చడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. గ్రామాల్లో శానిటేషన్ మంచినీటి సరఫరా నిరంతరం చేస్తున్నామన్నారు. పైప్ లైన్ లీకేజీ ఉంటే తక్షణమే చేయిస్తు న్నామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గ్రామాల్లో స్ప్రే చేయించడం జరుగు తుందని మంత్రికి వివరించారు. వీడియో సమావేశంలో అనకాపల్లి నుండి జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి, డిఆర్డిఏ, బీసీ కార్పొరేషన్, గృహ నిర్మాణ శాఖ, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యశాఖ, మత్స్య శాఖ, వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల,ఏపీఈపిడిసిఎల్ ఆర్అండ్ బి, ఆర్.డబ్ల్యు.ఎస్, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా అగ్నిమాపక అధికారులతో పాటు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విమ్స్'లో ఆమెకు ప్రత్యేకం!

**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్**

సాధారణంగా ఏద్కెనా ఆస్పత్రిలో ఇదో ప్రత్యేకం అంటే..అక్కడి చికిత్సకు అంత ప్రాముఖ్యత ఉందని అనుకుంటాం. కానీ ఘనత వహించిన విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో 'ఆమె'కు ప్రత్యేకం అంటూ సహచర సిబ్బంది చెవులు కొరుక్కోవడం ప్రస్తుతం కనిపిస్తోంది. కొంతమంది నర్సులు చెప్పినట్టే అధికారులు వింటున్నారంటూ మిగతా సిబ్బంది రగిలిపోతున్నారు. కొంతమంది స్టాఫ్ నర్సులు తమ రోస్టర్‌ను మార్చితే చాలు..ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి నచ్చినట్టు వ్యవహరిస్తుండడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. తమ రోస్టర్ మార్చకపోతే కలెక్టర్, సీపీ దగ్గరకు వెళ్లి ఫిర్యాదిస్తామంటూ బెదిరిస్తుండడంపై ఉన్నతాధికారులు సైతం భయపడాల్సిన పరిస్థితి. వివరాలిలా ఉన్నాయి. విమ్స్ ఆస్పత్రిలో 212మంది స్టాఫ్ నర్సులు పని చేస్తున్నారు. వారిలో ఒకరు మాత్రం చాలా ప్రత్యేకమనే చెప్పాలి. ఎందుకంటే రెండేళ్లగా ఆమె వ్యవహరిస్తున్న తీరుతో అధికారులు సైతం బాంచన్ అంటున్నారు.

### గతంలోనూ వివాదమే

విమ్స్‌లో పని చేస్తున్న ఓ స్టాఫ్ నర్సుకు గతంలో విదేశాల్లో అవకాశం వచ్చిందంటూ ఇక్కడి ఉద్యోగానికి రాజీనామా చేసేశారు. అయితే పరాయి దేశంలో డ్యూటీ తీరును తెలుసుకుని అక్కడ పనిచేయలేమనుకుంటూ తిరిగి వెనక్కు వచ్చేశారు. ఆర్నెళ్ల తర్వాత ప్రభుత్వ అనుమతితో మళ్లీ ఉద్యోగం తెచ్చేసుకున్నారు. అదంతా బానే ఉంది. కానీ జిల్లా సెలక్షన్ కమిటీకి తెలియకుండానే రెండోసారి విధుల్లోకి వచ్చేశారంటూ ఆరోపణలొచ్చాయి. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాల్ని జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా మాత్రమే ఎంపిక చేస్తారు. ఆమె విషయంలో మాత్రం విమ్స్ అధికారులు కనీసం జిల్లా సెలక్షన్ కమిటీ దృష్టికి తీసుకు వెళ్లకుండానే ఉద్యోగమిచ్చేశారు.

### తానేమన్నా..జీ హుజూర్

విమ్స్‌లో తనకు ఓపీ ఇన్‌చార్జి పోస్ట్ కావాలంటూ సదరు స్టాఫ్ నర్సు పట్టిందే పట్టు అన్నట్టు తొలిరోజుల్లోనే భీష్మించుకు కూర్చున్నారు. ఓసారి ఉద్యోగాన్ని వదిలి, రెండోసారి విధుల్లో చేరిన వారికి అధికారులు ఎలా జీ హుజూర్ అన్నారో వారికే తెలియాలి. ఆమె కంటే ఎంతోమంది సీనియర్లున్నప్పటికీ వారిని పక్కన పెట్టి ఆమెకే బాధ్యతలు కట్టబెట్టడంపై అప్పట్లో ఆరోపణలొచ్చాయి. ఇదిలా ఉంటే ఆస్పత్రిలో ఆమె అరాచకాలు రోజురోజుకూ అధికమైపోతుండడంతో పాటు సాక్ష్యాత్తూ ఆమె భర్త కూడా ఆస్పత్రికి వచ్చి హల్ చల్ చేయడంపై చర్చ జరిగింది. అయితే ఎవరేమంటే నాకేంటి అంటూ అడ్డొచ్చిన వారిపై ఫిర్యాదులు చేయడం మొదలెట్టారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విమ్స్ ఉన్నతాధికారులు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. అయితే ఆస్పత్రి పరిపాలనకు అడ్డుగా ఉంటున్న ఇటువంటి స్టాఫ్ నర్సును వేరే చోటకు పంపించాలని సదరు కమిటీ నివేదిక సమర్పించింది. అయినా అధికారులు మళ్లీ జీ హుజూర్ అంటూ ఆమెను ఇక్కడే కొనసాగిస్తూ వస్తున్నారు.

### ఓటీలో డ్యూటీ వేస్తే..

విమ్స్‌లో జరుగుతున్న తీరును ఇతర సిబ్బంది ఖండిస్తూ వస్తున్నారు. దీంతో విషయాన్ని గ్రహించిన ఉన్నతాధికారులు ఆ స్టాఫ్ నర్సుకు కొన్ని రోజుల పాటు ఆపరేషన్ థియేటర్లో డ్యూటీ చేయాలంటూ రోస్టర్ వేశారు. వాస్తవానికి గతంలోనూ ఆమెకు రోస్టర్ వేయగా, బయటి వ్యక్తులతో ఉన్నతాధికారులకు ఫోన్ చేయించి తన డ్యూటీని మళ్లీ ఓపీకే మార్పించుకున్నారనే ఆరోపణలున్నాయి. తాను చెప్పినట్టు వినకపోతే కలెక్టర్, సీపీకి ఫిర్యాదిస్తానంటూ చెప్పడంతో ఉన్నతాధికారులు..ఆమెను రోగులే లేని వార్డుకు మార్పు చేశారు. వాస్తవానికి అనారోగ్యంతో బాధపడే కొందరు తమకు వార్డుల్లో డ్యూటీలేయాలంటూ కోరినా అధికారులు పట్టించుకోలేదు. కానీ సాధారణ సమస్య పేరిట ఆమెకు మాత్రం వార్డులో డ్యూటీ వేయటంపై బాధితులంతా రగిలిపోతున్నారు. విమ్స్ ఆస్పత్రిలో ఆ ఒక్కరికే ఎందుకంత ప్రత్యేకం..అన్నింటా ఆమెకే ఎందుకంత ప్రియారిటీ..ఆమె చెప్పినట్టే అధికారులెందుకు వినాల్సి వస్తుందనే అంశాలపై ఉన్నతాధికారులు దర్యాప్తు జరిపించాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

# పరవాడ మండల అభివృద్ధికి సహకరించని పార్టీలు

## రూ.4కోట్ల అభివృద్ధి పనులకు ఆదిలోనే అడ్డుకట్టు -మండల పరిషత్ సమావేశానికి కొందరు వైసిపి, టిడిపి సభ్యులు దూరం -కావాలని హాజరు కాలేదని గుసగుసలు

**పరవాడ , సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్**

ప్రభుత్వం నుండి నిధులు తీసుకొస్తాను పరవాడ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను. అంటూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేస్తున్న కృషికి ఆదిలోనే అడ్డుకట్టు వేసేందుకు కొందరు వైసిపి నాయకులు, తెలుగుదేశం నాయకులు కుమ్మక్కు అవడంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుకుంటానే మిగిలిపోయే పరిస్థితి పరవాడ మండలంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే పరవాడ మండల పరిధిలో నాలుగు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు మండల పరిషత్ తీర్మానం అవసరమైంది .ఈ మేరకు సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే ఈ సమావేశంలో తీర్మానం చేయడం ద్వారా పరవాడ మండలంలో నాలుగు కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కలిగేది. అయితే అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు వైసిపి ,టిడిపి నాయకులు తో కుమ్మక్కై మండల పరిషత్ సమావేశానికి సభ్యులు రాకుండా అడ్డుకున్నారనే అపవాదును టిడిపి, వైసిపి నాయకులు మూట కట్టుకున్నారు. పరవాడ మండలాన్ని ఎమ్మెల్యే అభివృద్ధి చేద్దామన్న మండల పరిషత్ తీర్మానం చేయకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఎమ్మెల్యే పంచకర్ల మాత్రం తన నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతాను అంటూ చేసిన ప్రయత్నాలకు వైసిపి, టిడిపి కుట్ర రాజకీయాలతో వెనకకు పోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మండల అభివృద్ధి కోసం వైసీపీ ,టిడిపి నాయకులు తమ గ్రూపు రాజకీయాలు వదులుకొని ఎమ్మెల్యేకు సహకరించి మండలంను అభివృద్ధి పథంలో నడిపే విధంగా అందరు సహకారం అందించాలని పలువురు కోరుతున్నారు.

# డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించండి



**పాలకొండ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

పాలకొండ నగర పంచాయితీకి ఎన్నాళ్ళ నుండో వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి గాను సబ్ కలెక్టర్ యశ్వంత్ రెడ్డి ని కమిషనర్ ఎస్. సర్వేశ్వరరావు కలసి డంపింగ్ యార్డ్ సమస్య ను పరిష్కరించాలని కోరారు. అలాగే ప్రస్తుత పరిస్థితులను వివరించి నగర పంచాయతీ కి సంబంధించిన డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు.

## జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు అవగాహన

బాడంగి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:



బాడంగి మండలం వీర సాగరం క్లస్టర్ లోని బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం జిల్లేడు ద్రావణం తయారీ పై రైతులకు అవగాహన కల్పించారు దీనిని తయారు చేసే విధానం 200 లీటర్లు నీరు 20 కేజీల జిల్లేడుఆకులను నీటిలో మూడు రోజులు మురగ పెట్టాలని పంట పొలంలో పిచికారి చేసేటప్పుడుఒక ట్యాంకులో రెండు లీటర్లు జిల్లేడు ద్రావణం వేసి పిచికారి చేయాలని ప్రతి రైతు ఈ విధంగా చేయడం వల్ల రసాయనిక ఎరువు అయినాపొటాష్ అవసరం లేదు అని పొటాష్ లో ఉన్న పోషకాలు అన్ని కూడా జిల్లేడు ద్రావణంలో ఉంటాయి కావున ప్రతి ఒక్క రైతు దీన్ని తయారు చేసుకోవాలని తద్వారా తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని రైతులకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఐ సి ఆర్ పి టి రామలక్ష్మమ్మ రైతులు పాల్గొన్నారు.

## కసాయాలుతో మొక్కలు ఎదుగుదల.



బొబ్బిలి, సెప్టెంబర్10, మేజర్‌న్యూస్:

బొబ్బిలి డివిజన్ ఎం బూర్జవలస గ్రామంలో ఇటీవల తయారు చేసిన కసాయాలు వడకట్టి రైతులు కి ఇవ్వడం జరిగింది. ఇది స్ప్రే చేయమని సెప్పడం ధీనివల్ల మొక్కలు ఎదుగుదల తెగులు అరికడతాయి. పసుపు బెల్లాలు రైతులు కి 1 ఎసి 10 ప్లేట్ లు ఇవ్వడం ఇప్లేట్ లుకి గమ్ము ఉండడం వల్ల వరి చేనులో పసుపు ఉండడం వల్ల పురుగులు దోమలు ఆకర్షించబడి వాటికి అంటుకొని ఉండిపోతాయి. దీనివల్ల కొంత నివారణ చేయవచ్చు మరియు పురుగు ఉధృతి తెలుసుకోవచ్చు అని రైతులకు ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకర్రావు, కన్నం నాయుడు, శ్రీరాములు చెప్పి పొలంలో పెట్టించడం జరిగింది.

## భగవాన్ సత్యసాయి కృపతో గర్భిణీ స్త్రీలకు నారాయణ సేవ

**- మారుతి నగర్ సత్య సాయి సమితి సౌజన్యంతో- మాకివలస పి.హెచ్. సి నందు ప్రతినెల 9 వ తేదీన**

నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:



నరసన్నపేట పట్టణంలోని మారుతీ నగర్ సత్యసాయి మందిరం ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దివ్య ఆశీస్సులతో మాకివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 60 మంది గర్భిణీ స్త్రీలకు నారాయణసేవ (అన్నదానం)నిర్వహించారు. ఈ కార్యక్రమం గర్భిణీ స్త్రీల సహాయకులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ నారాయణ సేవ కార్యక్రమం ప్రతినెల తొమ్మిదవ తేదీన మాకి వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహించడం జరుగుతుందని మారుతి నగర్ సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ శ్రీమతి ఎం అమాయమ్మ ,సమితి కన్వీనర్ ఎం.ఎల్ నాయుడు జామి రామకృష్ణ, ఆర్ నిర్మల మరియు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాలువలో పేరుకు పోయిన మట్టిని తొలగించాలి

**: మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**

బొబ్బిలి, సెప్టెంబర్10, మేజర్‌న్యూస్:




పట్టణం లోని పలు కాలువల్లో పేరుకు పోయిన మట్టిని తక్షణమే తొలగించాలని సంబంధించిన అధికారులు, సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు పబ్లిక్ హెల్త్ మేస్త్రీలతో ఇందిరమ్మ కాలనీ మరియు నాయుడు కాలనీ ఏరియాలలో పర్యటించారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో కాలువలు మరియు రోడ్లను పరిశీలించి కాలువలలో పేరుకుపోయిన మట్టిని తొలగించాలని మరియు రోడ్లపై నీరు నిలిచి ఉన్న ఏరియాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయించాలని ఆదేశించారు. రోడ్ల పక్కన ఉన్న హీప్ లను తొలగించి కాలువలలోకి నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు. నాయుడు కాలనీలో బ్లాక్ స్పాట్లను క్లియర్ చేయించాలని, డ్రైన్లలో సిల్టు తొలగించాలని ఆదేశించారు.

## స్కూల్ కాంప్లెక్స్‌ల నిర్వహణపై వర్క్ షాప్



నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండల విద్యాశాఖ కార్యాలయం నందు మండల విద్యాశాఖ అధికారులు అధ్యక్షతన స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, సిఆర్ఎంటి లకు వర్క్ షాప్ మీటింగ్ నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణలో తీసుకోవలసిన ప్రధాన అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. స్కూల్ కాంప్లెక్స్ ఆర్గనైజేషన్ లో భాగంగా పాపులేషన్ ప్రాతిపదికన ప్రతి స్కూల్ కాంప్లెక్స్ కు పాఠశాలలో పంపిణీ చేయవలసి ఉన్నందున దగ్గరగా ఉన్న పాఠశాలలను గుర్తించిస్కూల్ కాంప్లెక్స్ లో విలీనం చేయాలని సూచించడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలను కూడా స్కూల్ కాంప్లెక్స్‌కు దగ్గరగా ఉన్న వాటిని యాడ్ చేయాలని నిర్ణయించారు. అన్ని స్కూల్ కాంప్లెక్స్ నందు పాఠశాల సంఖ్య సమానంగా ఉండేవిధంగాచర్యలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ లోనిసదుపాయాలను బట్టి స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ చేయాలని, స్కూల్ కాంప్లెక్స్ లను పునర్వ్యవస్థీకరణ చేసి బలోపేతం చేసేందుకు స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు కృషి చేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులు సూచించారు స్కూల్ కాంప్లెక్స్ నోడల్ ఆఫీసర్గా సీనియర్ హెచ్ఎం, ఎంఈఓ టు బాధ్యత నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారులుఉప్పాడ శాంతారావు,పేడాడ దాలినాయుడు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్లు సిఆర్ఎంటిలో పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఉత్తమ నాయకులు కావాలి

**జేసీఐ వారోత్సవాలలో వ్యవస్థాపకులు డా.జామి.భీమశంకర్**

శ్రీకాకుళం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:

ప్రతీ విద్యార్థి, విద్యార్థినిలు ఉత్తమ నాయకులుగా తయారవ్వాలని జేసీఐ శ్రీకాకుళం వ్యవస్థాపకులు డా.జామి.భీమశంకర్ మంగళవారం తెలిపారు. జేసీఐ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక విద్యాధరి డిగ్రీ కళాశాలలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన.అనిల్ కుమార్, జేసీఐ శ్రీకాకుళం గ్రీన్ సిటీ అధ్యక్షురాలు బెందాళం.వరలక్ష్మి సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్టణానికి చెందిన ట్రైనర్ జేసీ జీవన్ జ్యోతి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కల్పించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లలీషానాలను నేర్చుకోవాలని, అప్పుడే సమాజంలో మనం ఎలా ఉండాలో, పెద్దలతో ఎలా మెలగాలో తెలుస్తుందని, ప్రతీ ఒక్కరినీ గౌరవించాలన్నారు. చిన్న నాటి నుండే సమాజం పట్ల మక్కువ ఉండాలని, తల్లితండ్రులను, గురువులను గౌరవించి వారి అడుగుజాడల్లో, వారి సూచనలను పాటిస్తే మీ జీవనవిధానంలో మార్పుపాను చూస్తారన్నారు. అలాగే విద్యార్థి దశ నుండే సేవా రంగంవైపు అడుగులు వెయ్యాలని, జేసీఐ అందుకు మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాయని తెలిపారు. అధ్యక్షులు కూన.అనిల్, బెందాళం. వరలక్ష్మి లు మాట్లాడుతూ




విద్యార్థులు ఇష్టపడి చది తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి ప్రతీ విద్యార్థి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. రెండవ రోజులో భాగంగా స్థానిక ప్రభుత్వ కళాశాలలో జెసి డా. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జేసీఐ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతీ జెసి మెంబెర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి తమ్మినేని. ఉషారాణి, జెసి ఉర్లం.శివతేజ, జేసీ ఆర్.శ్రీనివాసరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కిల్లాం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోండి

**స్వచ్ఛందంగా వరద బాధితులను ఆదుకోండి: ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**




నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలం కిల్లాం గ్రామాన్ని ప్రతి గ్రామము ఆదర్శవంతంగా తీసుకోవాలని, స్వచ్ఛందంగా 50 వేల రూపాయలు విరాళాలు సేకరించి సీఎం సహాయ నిధికి వరద బాధితుల సహాయార్థం అందించడంలో గ్రామస్తులు గ్రామ నాయకులు చూపిన చొరవ అభినందనీయమని శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలకు అతలాకుతలమైన విజయవాడతో పాటు చుట్టు ప్రక్కల భారీగా సంభవించిన వరదలకు సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు నరసన్నపేట నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు అండగా నిలవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కిల్లాం గ్రామంలో వరద బాధితుల కోసం సర్పంచ్ ఆర్.బి రామన్న ఆధ్వర్యంలో సేకరించిన 50000 రూపాయలను సీఎం రిలీఫ్‌ండ్ చెక్కును గ్రామస్తులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవతా దృక్పథంతో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న సాటివారికి సహాయార్థం విరాళాలు సేకరించిన కిల్లాం ప్రజానీకానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.బి. రామన్న ,ఉప సర్పంచ్ పొట్నూరు సత్యనారాయణ ,పందిరి శ్రీనివాసరావు ,ఆర్.నరసింహ మాస్టర్ ,టి.శ్రీనివాసరావు , టి.బలరాం ,పి.ప్రభాకర్ రావు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశనుంచి నాయకత్వ లక్షణాలు అలవరచుకోవాలి

**సమాజ సేవలో మమేకమై ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలి**

శ్రీకాకుళం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్

ప్రతీ విద్యార్థి, విద్యార్థినిలు ఉత్తమ నాయకులుగా తయారవ్వాలని జేసీఐ శ్రీకాకుళం వ్యవస్థాపకులు డా.జామి.భీమశంకర్ మంగళవారం తెలిపారు. జేసీఐ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక విద్యాధరి డిగ్రీ కళాశాలలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన. అనిల్ కుమార్, జేసీఐ శ్రీకాకుళం గ్రీన్ సిటీ అధ్యక్షురాలు బెందాళం. వరలక్ష్మి సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విశాఖపట్టణానికి చెందిన ట్రైనర్ జేసీ జీవన్ జ్యోతి విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కల్పించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లలీషానాలను నేర్చుకోవాలని, అప్పుడే సమాజంలో మనం ఎలా ఉండాలో, పెద్దలతో ఎలా మెలగాలో తెలుస్తుందని, ప్రతీ ఒక్కరినీ గౌరవించాలన్నారు. చిన్న నాటి నుండే సమాజం పట్ల మక్కువ ఉండాలని, తల్లితండ్రులను, గురువులను గౌరవించి వారి అడుగుజాడల్లో, వారి సూచనలను పాటిస్తే మీ జీవనవిధానంలో మార్పుపాను



చూస్తారన్నారు. అలాగే విద్యార్థి దశ నుండే సేవా రంగంవైపు అడుగులు వెయ్యాలని, జేసీఐ అందుకు మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నమనీతెలిపారు. అధ్యక్షులు కూన, అనిల్, బెందాళం. వరలక్ష్మి లు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చది తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి ప్రతీ విద్యార్థి ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. రెండవ రోజులో భాగంగా స్థానిక ప్రభుత్వ కళాశాలలో జెసి డా. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. జేసీఐ కార్యక్రమా లకు సహకరిస్తున్న ప్రతీ జెసి మెంబెర్స్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసి తమ్మినేని. ఉషారాణి, జెన్ ఉర్దం.శివతేజ, జేసీ ఆర్.శ్రీనివాసరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



ఎచ్చెర్ల, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:

**ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు - ఎస్ఎం పురం లో 3,000 మందికి అన్నదానం**

దానాలు అన్నిట్లోనూ అన్నదానం మహాదానంతో సమానం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎస్ఎం పురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళ్లుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# భళా శంకరన్న

**- వంశధార నదికి రూరల్ మండలం పొన్నాం వద్ద గండి- ఎమ్మెల్యేకు విన్నవించిన గ్రామస్తులు- యుద్ధ ప్రాతిపధికన బోన గట్టుకు... రక్షణ గట్టు నిర్మాణం- వేలాది ఎకరాల పంట పొలాలను కాపాడిన ఎమ్మెల్యే శంకర్- ఎమ్మెల్యే శంకర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్న రైతులు, గ్రామస్తులు**

శ్రీకాకుళం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్:

గతంలో తమ కష్టం చెప్పుకున్నా పట్టించుకునే వారు ఉండేవారు కాదు... వంశధార నదిలో నీటి ప్రవాహం పెరిగి వరద ఉధృతి వచ్చి తమ పంట పొలాలు నీట ముంపునకు గురవుతుంటే కళ్ల నిండా కన్నీళ్లు నింపుకుని... పంటి బిగువన బాధను బిగబట్టి.. బిక్కుబిక్కుమంటూ బతుకు వెళ్లదీసుకునే వాళ్లం. ఇది గత 20 ఏళ్ల సంది గ్రామాల్లో నెలకొన్న పరిస్థితి... కానీ ఇప్పుడు ఒకడొచ్చాడు... కష్టం అని తెలిసిన వెంటనే ఆ కష్టానికి అడ్డంగా నిలబడి ప్రజల సమస్యకు పరిష్కారం చూపే అసలు... సిసలైన నాయకుడొచ్చాడు అతడే శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం రూరల్ పొన్నాం పంచాయతీలో వంశధార నదికి ఆనుకొని ఉన్న బోనగట్టు వంశధార నదిలో వరద ప్రవాహం కారణంగా కోతకు గురైంది. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇసుక దొంగలు ఇక్కడ అక్రమ ఇసుక ర్యాంపు నిర్వహణకు బోనగట్టును కొంతమేర తొలగించారు. నదిలోకి నేరుగా ర్యాంపును ఏర్పాటు చేసుకొని ఈ ప్రాంతంలో ఇసుకను యధేచ్ఛగా అక్రమంగా తరలించేవారు. ఇదే అదునుగా గట్టును తొలగించే సమయంలో ఆ గట్టు మట్టిని కూడా ఇతర ప్రాంతాలకు తరలించేశారు. దీంతో వంశధార నదిలో నీటి ప్రవాహం పెరిగితే ఈ బోనగట్టు గుండా నీరు పొలాల్లోకి చేరి వేలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగే పరిస్థితి ఉండేది. ఈ పరిస్థితిని గతంలో నాయకులకు వివరించినా పట్టించుకున్న పాపాన పోలేదు. గత మూడు రోజుల క్రితం వంశధార నదిలో నీటి ప్రవాహం పెరగడంతో మరలా పొలాల్లోని వరద నీరు వచ్చి చేరింది. దీంతో పొన్నాం గ్రామస్తులు, రైతులు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ను కలిసి తమ పరిస్థితిని వివరించారు. దీంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే కలెక్టర్ సంబంధిత శాఖాధికారులతో చర్చించి యుద్ధప్రాతిపధికన పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంబంధిత శాఖాధికారులు డ్రోన్లతో పరిస్థితిని సమీక్షించి భారీ వర్షాలను సైతం లెక్క చేయక పొన్నాం వద్ద ఉన్న బోనగట్టు వద్దకు చేరుకొని గండి పడిన ప్రాంతాన్ని ఆర్ డీఓ, సీఈవో, ఇంజినీర్లు పరిశీలించారు. హుటాహుటిన ప్రొక్లైనర్లతో బోనగట్టును 100 మీటర్ల పొడవు, నాలుగు మీటర్ల ఎత్తు చేశారు. ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లతో మట్టిని తెచ్చి రాత్రీ పగలూ శ్రమించి గట్టును నిర్మించారు. వేసవిలో శాశ్వత



పనులు చేపడతామని అధికారులు హామీనిచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు. దీంతో వంశధార నదిలో 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నా వరద వచ్చే పరిస్థితి లేదని, ఇప్పుడు బోనగట్టు దానిని తట్టుకోగలదని గ్రామస్తులు చిరునవ్వుతో చెప్పారు. గట్టు తెగి నీరు పంట పొలాల్లోకి వస్తే సుమారు 1100 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లేదని వారు తెలిపారు. ఓట్ల కోసం రాజకీయాలను చేసే నాయకులను చూశాం కానీ... ప్రజల కోసం... ప్రజల కష్టాలను తీర్చడం కోసం పనిచేసే నాయకుడు గొండు శంకర్ అని వారంతా ముక్తకంఠంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ మండల యువత అధ్యక్షులు గురుగు లక్ష్మణ, పొన్నాం ఉపసర్పంచ్ వంకాయల ప్రకాష్, సీనియర్ టీడీపీ లీడర్ దుంగ ఆనందరావు, నీటి సంఘం మాజీ ఉపాధ్యక్షులు గుండ అప్పలనాయుడు, మాజీ అధ్యక్షులు గురుగు నర్సింగరావు, నీలంశెట్టి తమ్మయ్య, రంది మార్కండేయులు, సేనాపతి వెంకటరావు, నీలంశెట్టి అప్పలరాజు, మజ్జి శ్రీనివాసరావు, బట్టేరు మాజీ సర్పంచ్ కర్రి ఆదన్నలతో గ్రామ పెద్దలు, కూటమి అభ్యర్థులు, రైతులు, గ్రామస్తులు ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వరద బాధితులకి రూ.20,000

**సహాయం చేసిన నందివాడలి క్రిష్ణబాబు**



కురుపాం, సెప్టెంబర్10, మేజర్‌న్యూస్:

కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి తోయక జగదీశ్వరి చేతుల మీదగా విజయవాడ వరద బాధితులకు సహాయార్థం అరకు పార్లమెంటు ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి నందివాడ కృష్ణ బాబు ఇరువైవేలు రూ.20,000 అందచేశారు. ఇవి ఎమ్మెల్యే జగదీశ్వరి చేతులమీదగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అందజేయమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రోబ్బా లోవరాజు రాష్ట్ర అధ్యక్షులు, ట్రైబల్ రైట్స్ ఫోరం, టిడిపి నాయకులు మండగి భూషణరావు, కళావతి, కురుపాం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొండయ్య, కురుపాం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు గురన శ్రీరామమూర్తి నాయుడు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## 18 నుంచి మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు

పూసపాటిరేగ, సెప్టెంబర్10, మేజర్‌న్యూస్:



మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు ఈనెల 18 నుంచి రెండు రోజులపాటు వెంపడం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారులు పాపి నాయుడు, రాజ్ కుమార్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల స్థాయిలో ఉన్న విద్యార్థుల్లో ఆటల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ మండల స్థాయి పోటీలు ప్రభుత్వం నిర్వహించేందుకు నిశ్చయించిందన్నారు. అండర్ 14, 17 విభాగాల్లో ఉన్న విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్న ఎందుకు అర్హులు అన్నారు. కబడ్డీ తో పాటు వాలీబాల్ ఫుట్బాల్, అథ్లెటిక్స్, చెస్, యోగా వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి మండలంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులకు క్రీడలకు సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలపై మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారులు అవగాహన కల్పించారు. మండల స్థాయిలో ప్రతిభ క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పోటీలలో తలపడనున్నట్లు ఈ సందర్భంగా మండల విద్యాధికారుల స్పష్టం చేశారు.

## వరద బాధితులకు పదివేలు విరాళం

బాడంగి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:



బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నాయన ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం మండలంలోని ఎరుకులపాకలు గ్రామానికి చెందిన టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయనవలస ఎంపీటీసీ పాలవలస గౌరు మంగళవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం బొబ్బిలి కోటలో ఎమ్మెల్యేను కలిసి ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదుగా ఏపీ సీఎం సహాయనిధికి విరాళం అందించినట్లు పాలవలస గౌరు విలేకరులకు తెలిపారు అదే విధముగా పాలవలస గౌరు ఏపీ ఎరుకుల సేవా సంఘం ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యక్షులు హోదాలో ఏపీ రాష్ట్ర ఎరుకుల సేవా సంఘం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా సంఘం తరపున విజయవాడ వరద బాధితులకు మరో 5000 రూపాయలు వారం రోజుల కిందట విరాళం అందించినట్లు ఆయన తెలిపారు.

## గార ఎస్ఐగా జనార్ధన్

గార, సెప్టెంబరు10, మేజర్‌న్యూస్:



గార ఎస్ఐగా రెల్ల జనార్ధన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో బూర్జ, పాలకొండ, జి.సిగడాం, వంగర, సంతకవిటిల్లో జనార్ధన్ ఎస్ఐగా పనిచేశారు. ప్రస్తుతం అనకాపల్లి సీసీఎస్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గడిచిన ఎన్నికల సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆయనను ఆ జిల్లా ఎస్పీ ప్రశంస పత్రంతో అభినందించారు. ముక్కుసూటి తత్వం, నిజాయితీ, సమర్థత కలిగిన అధికారిగా జనార్ధన్‌కు పేరుంది.

## గేటు లేక పోవడం వలనే నీరు వృధా

**ఇరిగేషన్ డి ఈ నారాయణ**

సీతంపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:



గుమ్మగెడ్డ రిజర్వాయర్ కు గేటు లేకపోవడం వల్ల నీరు వృధా పోతుందని గౌరవ డిఈ ఇరిగేషన్ నారాయణ ఏ ఈ నాగేంద్ర ) చెప్పడం జరిగింది. కొన్ని సంవత్సరాలుగా ఈ గేట్ లేకపోవడం వల్ల గ్రామస్తులు గ్రామసభలో కూడా ఈ విషయంపై చర్చించడం జరిగింది. గౌరవ కలెక్టర్ గారి అనుమతితో ఈ రిజర్వాయర్‌కు వేసవికాలంలో గేటు ఏర్పాటు చేయటానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎంపీడీవో గీతాంజలి సీతంపేట, ఎస్‌హెచ్‌ఓ సీతంపేట జగదీష్ నాయుడు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాబురావు, విలేజ్ సర్వేయర్ బలరాం, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్యామ్, సచివాలయ సిబ్బంది చిన్నారావు మరియు గ్రామస్తులు గుమ్మ గెడ్డ రిజర్వాయర్ కాలువ దగ్గరకు వెళ్లడం జరిగింది. ప్రస్తుతము నీరు వల్ల పంటలకు ఎటువంటి నష్టము కలగలేదని గ్రామస్తులు, వ్యవసాయ అధికారులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో చవితి ఉత్సవాలు

ఆమదాలవలస, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:



ఆమదాలవలస పట్టణం మోనింగి వారి వీధిలో డి 7 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఏడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించే ఈ ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ



**ఆమదాలవలస రూరల్, సెప్టెంబర్ 10, మేజర్ న్యూస్:**

గర్భిణీలు పౌష్టికాహారం సక్రమంగా తీసుకుంటే, మంచి ఆలోచనలు కలిగి ఉండడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తాడని ఆమదాలవలస ఐ సి డి ఎస్ పి ఓ అనూరాధ అన్నారు. మండలంలో అక్కులపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణీలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని అందజేశారు. శ్రీసత్యసాయి అమృత ఆహార పథకంలో భాగంగా అర్హులైన ఇద్దరికి సీమంతాలు నిర్వహించారు. ప్రతి నెల ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని పీ వో అన్నారు. గర్భిణీలకు ఈరోజు పేడాడ ఆదిత్య కుమారుడు ఉజ్వల్ పుట్టినరోజు సందర్భంగా పౌష్టికాహారం అందించడంపై అభినందించారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మానవసేవయే మాధవ సేవగా గుర్తించి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జోనల్ కన్వీనర్ జనార్ధనరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి భాయ్, డాక్టర్ వసంత కుమారి, సమితి సభ్యులు పోలినాయుడు, అరుణ, కుమారి, రమణమ్మ, శ్రీదేవి,జాయింట్ డిస్ట్రిక్ట్ యూత్ కో ఆర్డినేటర్ సాయికృష్ణ , జోనల్ యూత్ కో ఆర్డినేటర్ పవన్, సురేష్ ,తేజ, రామచంద్ర , శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలతో నిండి భవిష్యత్తును బలి చేయొద్దు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - శ్రీకాకుళం ప్రాంగణం స్టూడెంట్ వెల్ఫేర్ ఆద్వర్యంలో జాతీయ ఆత్మహత్య నివారణ అవగాహన రోజు ను పురస్కరించుకుని ఐఐఐటీలో విద్యార్థులకు చైతన్యం కలిగించే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య వైద్యులు MD డాక్టర్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ ప్రతి విషయాన్ని జాగ్రత్త అవగాహన చేసుకోవాలి. హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న పిల్లలు ఏ సమస్య వచ్చినా వెంటనే సంబంధిత వెల్ఫేర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ధైర్యంగా సమస్యను పరిష్కరించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డాక్టర్ అచ్యుత్ ప్రాక్టికల్ గా విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటారు అనేది వివరించారు. డైరెక్టర్ ప్రొఫెసర్. కె.వి.జి.డి బాలాజీ మాట్లాడుతూ ఐఐఐటీలో ఇప్పటికే విద్యార్థుల్లో చైతన్యం కలిగించేలా అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని మరియు ఇక్కడ చదువుతున్న పిల్లలను మా పిల్లలు వలే చక్కగా చూసుకోవటం జరుగుతుంది అన్నారు. కొత్తగా వచ్చిన పిల్లలు అకాడమిక్ పైన శ్రద్ధ పెట్టి బాగా చదువుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి . ముని రామకృష్ణ మాట్లాడుతూ పిల్లలు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని తరగతులు పూర్తి అయ్యాక ఎన్.ఎస్.ఎస్, యోగా, వ్యాయామం, సంగీతం, లైబ్రరీ లాంటి వాటి పై దృష్టి పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ బాలాజీ,పరిపాలన అధికారి ముని రామకృష్ణ,డీన్ కె.మోహన్ కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గెదెల రవి జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా.పి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు గౌరికి సిరికొండ గ్రామస్థులు పౌర సన్మానం

**పాలకొండ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



పాలకొండ మండలం సిరికొండ ప్రాదిమిక పాఠశాల లో ఉపాధ్యాయ రాలుగా పని చేస్తున్న గౌరి ని సిరికొండ గ్రామస్థులు మంగళవారం పౌర సన్మానం చేశారు. ఇటీ వల ఆమేకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మన్యం జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. ఐటిడిఏ ఉపావిధ్యాది కారి పి నారాయుడు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సహచర ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు.

## రేగిడి దత్త పీఠంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

**రేగిడి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



మండల కేంద్రమైన రేగిడి దత్త పీఠంలో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యనారాయణ నాయుడు ఆధ్వర్యంలో దత్త పీఠం కన్వీనర్ రుంకు శ్రీనివాసరావు మాస్టారు అధ్యక్షతన వినాయక నవరాత్రులను పురస్కరించుకొని ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు.పాలకొండ కు చెందిన బ్రహ్మశ్రీ మంగిపూడి రామశేషు, మొదటి రోజు శ్రీ గణపతి లీలలు,రెండవ రోజు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వైభవం మూడవ రోజు శ్రీ పార్వతీ పరమేశ్వర మహాత్మ్యం ప్రవచనం జరిగింది ఈ కార్యక్రమంలో యర్రా పాత్రుని భాస్కరరావు, కుడుతుల మురళీ, జల్లు శివ పూతి బాలక్రిష్ణ ,సామంతుల మధు, బొత్స గజేంద్ర నాయుడు ,యర్రా పాత్రుని హేమసుందర రావు ,వై వి రమణ ,భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆధ్యాత్మిక వక్త శ్రీ మంగిపూడి రామశేషుని ఘనంగా సత్కరించారు.

## సీజనల్ వ్యాధులపై వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

**రామభద్రపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



మండలంలో కురుస్తున్న వర్షాలు కు గ్రామపంచాయతీలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇటువంటి తరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల అభివృద్ధి అధికారి రమామ ని సూచించారు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అరిక తోట పీహెచ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీలో ఉన్న కాలువలుబీసీంగ్ చల్లాలని క్లోరినేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తన నిర్వహించాలని అపర పారిశుద్ధ్యం నిర్మూలన చర్యలు తీసుకోవాలని తెలిపారు ప్రజలకు వైద్య సిబ్బంది ఆరోగ్య సలహాలు ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలోఆరిక తోట ఈవో మల్లేశ్వరరావు రామభద్రపురం. హెల్త్ సూపర్వైదర్ నడిమింటి వాసుదేవరావు మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చౌక్కాపు శ్రీరామ నాయుడు పాల్గొన్నారు.

## పెదరామ వంతెన పనులకు త్వరలో మోక్షం

**సీతంపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



మన్యం పెదరామ వంతెన మరమ్మత్తుల నిమిత్తము గౌరవ కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. PIU డిపార్ట్మెంట్ తరఫునుంచి ఏఈ గౌరీ శంకర్ బ్రిడ్జ మరమ్మత్తులు నిమిత్తము కలెక్టర్‌కి పూర్తి వివరాలు తెలియజేసి ఉన్నారు. పెదనామాకు సర్పంచ్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు భారీ వాహనాలు ఆ వైపుగా రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ఉన్నారు. ఈ బ్రిడ్జి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏఈ కి చెప్పడం జరిగింది.

# ఆత్మహత్యలు వద్దు-నిండైన జీవితం ముద్దు

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**




స్థానిక సర్వజన ఆసుపత్రిలో ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలను నివారణకోసం ప్రజల్లో అవగాహన కలిగించడానికి 2003వ సంవత్సరం నుండి ఈ దినోత్సవం నిర్వహించబడు తుంది. ఆత్మహత్యల నివారణ కోసం అంతర్జాతీయ అసోసియేషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్యలతో కలిసి ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. 2003లో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ మొదటి కార్యక్రమంలో, ప్రపంచ ఆరోగ్య సంస్థ 1999లో ప్రపంచ ఆత్మహత్యల నివారణకు చూపిన చొరవ దాని అమలుకొరకు చేసిన ప్రణాళికలకు సంబంధించి ప్రస్తావించబడింది. ఆత్మహత్యకు ముందు ప్రవర్తనల గురించి అవగాహన పెంచడానికి, వాటిని ఎలా సమర్థవంతంగా నిరోధించాలో తెలియజేయడానికి ప్రపంచ, ప్రాంతీయ, జాతీయ బహుళ-రంగ కార్యకలాపాల సంస్థ ఏర్పాటుచేయాలని, ఆ సంస్థ ద్వారా జాతీయ విధానాలు, ఆత్మహత్యల నివారణ ప్రణాళికలను అభివృద్ధి చేయడానికి, అంచనా వేయడానికి దేశాల సామర్థ్యాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపింది. 2014లో విడుదల చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ మానసిక ఆరోగ్య నివేదిక ప్రకారం, తక్కువ ఆదాయంఉన్న దేశానికి జాతీయ ఆత్మహత్యల నివారణ ప్రణాళిక లేదని, తక్కువ- మధ్యతరగతి ఆదాయపు దేశాలలో 10% కన్నా తక్కువగా, ఎగువ మధ్య- అధిక ఆదాయ దేశాలలో దాదాపు మూడవ వంతుగా ఉన్నట్లు నివేదించింది. 2011లో ఒక అంచనా ప్రకారం ఈ సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ 40 దేశాలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాయి. ఆత్మహత్యలు వద్దు నిల జీవితం ముద్దు అంటూ నినాదాలు చేస్తూ, అవగాహన నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎంమెచల్ ప్రోగ్రాం ఆఫీసర్ కే పద్మావతి, సునీత లెక్చరర్ ఎస్ ఎన్ హరిప్రియ. శ్రీదేవి పాల్గొన్నారు.

# శిథిలమైపోతున్న వంతెన..కూలుతుందేమో !

**- ప్రమాదం జరగవచ్చు పరిశీలించండయ్యా!- కొల్లివలస పోలాకిగడ్డ వంతెన స్థితిపై స్థానికుల ఆవేదన**

**నరసన్నపేట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



నరసన్నపేట నియోజకవర్గ పోలాకి మండలం తలసముద్రం పంచాయితీ కొల్లివలస గ్రామం వద్ద వంశధార కాలువ పోలాకి గెడ్డ పై 50 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన శిధిలావస్థకు చేరుకుంది. వంతెన అడుగుభాగం పూర్తిగా గజాలు తేలి కనిపిస్తున్నాయి. వంతెన నిర్మాణం కోసం ఆనాడు వేసిన స్తంభాలు బలహీనపడి కూలేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తుంది. సుమారు 10 గ్రామాల ప్రజలు వారి నిత్య అవసరాల కోసం ఈ వంతెనపైనుండి నిరంతరము ప్రయాణాలు కొనసాగిస్తూ ఉంటారు. తలసముద్రం, జొన్నాం, దుబ్బకవానిపేట, మల్లవానిపేట, జనావానిపేట, కొల్లివలస ప్రాంతాల నుండి వందలాది మంది విద్యార్థులు చదువుల కోసం ఉన్నత పాఠశాలకు, కళాశాలకు వెళ్లేందుకు ఏకైక మార్గంగా ఈ వంతెన, గ్రామీణ ప్రాంత అవసరాలకు, రైతుల అవసరాలకు ఎరువులు మందులు రవాణాకు ఈ పరిసర ప్రాంత ప్రజలకు పోలాకి గడ్డపై ఉన్న ఈ వంతెన ప్రధాన రవాణా వనరు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అనే ఆవేదనతో పలువురు రాజకీయ నాయకులకు, అధికారులకు విన్నవించడం జరిగింది కానీ వంతెనపై ఇప్పటివరకు రాజకీయపరమైన హామీలు తప్ప పనులు నిర్వహించే హామీలు దక్కలేదని ఈ గ్రామాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి ఎటువంటి ప్రమాదం జరగకముందే వంతెన నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని, విజ్ఞప్తి చేస్తున్నారు.

# సేకరించిన చెత్త...కొండలక్కివలస చెంత

**- గ్రామస్తుల తిరుగుబాటుతో కదలిన పంచాయతీ యంత్రాంగం- పోలీసులు కార్యదర్శి జోక్యంతో సద్దుమణిగిన వివాదం.**



**పోలాకి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

పోలాకి గ్రామపంచాయతీ నుండి మరి కొన్ని పంచాయితీల నుండి సేకరించిన చెత్తను కొండ లక్కీవలస ప్రాంతంలో రాత్రి సమయాలలో వేయడంతో గ్రామస్తులు తీవ్ర ఆవేదనతో అడ్డుకోవడం జరిగింది. పోలాకి రోడ్డు నుండి కొండలక్కివలస ప్రాంతానికి సుమారు ఒక కిలోమీటర్ దూరం ఉంటుంది. గత ప్రభుత్వం హయాములోగ్రామస్తుల కోరిక మేరకు40 లక్షల ఖర్చుతో రోడ్డు నిర్మాణాన్ని కూడా చేశారు. అయితే ప్రస్తుతం ఆ రోడ్డుకి ఇరువైపులా గ్రామాల నుండి సేకరించిన చెత్తను డంపింగ్ చేయడంతో గ్రామస్తులు తిరుగుబాటు చేయడంతో వెనక్కి తగ్గి వేసిన చెత్తను తిరిగి తీసుకెళ్లేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి హామీ ఇచ్చినట్లు సమాచారం. వెదుళ్ళ వలస గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి ప్రోత్సాహంతో తమ తోట పరిసరాలు ఎత్తు చేసేందుకు గ్రామాల నుండి చెత్త సేకరిస్తున్నారని చెత్తతో ఎత్తు చేయడం ఆ భూములను కబ్జా చేసేందుకని కొండలక్కీ వలస గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిని గ్రామస్తులు అడ్డుకోవడంతో గ్రామానికి చేరుకున్నపోలీసులు, పంచాయతీ కార్యదర్శి ఇకపై ఇలా జరగదని హామీ ఇవ్వడంతో వివాదము సద్దుమణిగింది. పలుమార్లు మండల పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని వారు పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని, తమ గ్రామ పరిసరాల్లో చెత్తను వేయడం గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా భావిస్తున్నామని, ఒక ఊరి చుట్టూ వేరొకరి అవసరాలకు గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించి చెత్త వేయడమేంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# రాష్ట్ర పండుగగా కొత్తమ్మతల్లి ఉత్సవాలు

**ప్రభుత్వం రూ.1కోటి నిధులు మంజూరు**

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



కోరిన కోర్కెలు తీర్చే స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు తాజాగా ఎండోమెంటుశాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ, మత్స్యశాఖ, పాడిపరిశ్రమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వానికి నివేదించిన మేరకు ఎండోమెంటుశాఖ స్పందిస్తూ ఈ ఉత్తరత్వాలు జారీ చేసింది. ఈ నిర్వహణ కోసం కోటి రూపాయిలు నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. ఉత్సవాలు అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాలనుంచే కాకుండా ఒడిస్సా, చతీస్‌గడ్, జార?ండ్ వంటి రాష్ట్రాల నుంచి సుదర్గీ ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. అయితే అది, మంగళ, గురవారంలే కాకుండా శ్రావణమాసంలో శుక్రవారాలు కూడా వేలాది మంది భక్తులు రావడంతో ఈ ఆలయం ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. అయితే ఈ ఉత్సవాలు జిల్లా కలెక్టర్, రెవెన్యూ, పోలీస్ వంటి శాఖలు సమన్వయంగా నిర్వహించాలని ఎండోమెంటుశాఖ ఈ ఉత్తర్వుల్లో పేర్కొంది. దీనికి కేటాయించిన నిధులను శ్రీ సూర్యనారాయణ దేవాలయం నిధులు నుంచి సమకూర్చటం జరుగుతుందని వెల్లడిరచింది. మంత్రి అచ్చెన్నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా కృషిచేసిన మంత్రి అచ్చెన్నాయుడుకు స్థానిక దేవాదాయశాఖ అధికారులతో పాటు స్థానిక దేశం నేతలు బోయిన గోవిందరాజులు, బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, కర్రి అప్పారావులుతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రవేటికరణ ఆపాలి




**అరకులోయ, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు, జిల్లా సిఐటియు కార్యా నిర్వాహక కమిటీ సభ్యుడు కె.మగ్గన్న డిమాండ్ చేశారు. అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ప్రవేటికరణ ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విడ నాడాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేస్తూ స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద కొద్దిసేపు బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు, జిల్లా సిఐటియు సభ్యుడు కె.మగ్గన్న మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ ఫరం కాకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సొంత గనులు ఉక్కుకు కేటాయించి కూటమి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దొడ్డిదారిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రవేటికరణ చేయాలని కుట్ర చేస్తోందని వారు విమర్శించారు. 9,000 కోట్ల పెట్టుబడికి 58 వేల కోట్ల డివిడెండ్ చెల్లించిన విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నించడం సబబుగా లేదన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో, 64 మంది పార్లమెంట్ సభ్యుల రాజీనామాలతో, 32 వేల ఎకరాల రైతుల భూమిని సేకరించి నిర్మించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని వదులుకోవడానికి రాష్ట్రంలోని ప్రజలు సిద్ధంగా లేరని, అవసరమైతే కార్మిక కర్షకుల ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధంగా ఉన్నట్టు ఉమామహే శ్వర రావు, మగ్గన్న హెచ్చరించారు. రాస్తారోకో కార్యక్రమానికి ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దాడి. రాజు, జిసిసి సభ్యుల తయారీ కేంద్రం సంఘం నాయకులు సింహాద్రి, సింహాచలం, ఆటో యూనియన్ ప్రతినిధులు హరి, శ్రీను, ఆదివాసి అధ్యక్షుడు జి.బుజ్జిబాబు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# వరదల ప్రభావిత కస్టమర్లకు సత్వర సహాయం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి వరదలు ప్రజల జీవితానికి, ఆస్తికి విస్తృత స్థాయిలో నష్టాన్ని కలిగించాయి. భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈ క్లిష్ట సమయాల్లో తన కస్టమర్లు తిరిగి కోలుకోవడానికి సకాలంలో, సమర్థవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్లను అందించి వారి పట్ల తన నిబద్ధతను చాటిచెప్తుందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారుఈ క్లిష్టమైన సమయాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలకు బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందని, ఈ విపత్తు వలన ప్రభావితమైన వారికి సాధ్యమైనంత సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉందని . బజాజ్ అలియంజ్‌తో పాటు ఇన్సూరెన్స్ పరిశ్రమ పౌరులకు, ప్రత్యేకించి సంక్షోభ సమయాల్లో, సేవలు అందించడానికి అంకితం అయింద న్నారు. కస్టమర్లకు సహాయం చేయడానికి, కంపెనీ వేగవం తమైన, సమర్థవంతమైన మద్దతును అందించడానికి అనేక చర్యలను చేపట్టిందని ఇది వారికి కొంత ఉపశమనం కలిగిస్తుందన్నారు. కస్టమర్ ప్రశ్నలకు సమాధా నాలు అందించడానికి ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయబడిందని, అవాంత రాలు లేకుండా క్లెయిమ్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడాయని, కస్టమర్ల భద్రతకు హామీ ఇవ్వడానికి, అవసరమైనప్పుడు వారి క్లెయిమ్‌లకు ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభావిత ప్రాంతాల్లోని వారిని సంప్రది స్తుందన్నారు.

ఈ కష్టకాలంలో పాలసీదారులు తమ జీవితాలను పునర్నిర్మించడంలో సహాయ పడటానికి అందుబాటులో ఉన్న అన్ని వనరులను సేకరించడానికి కంపెనీ కట్టు బడి ఉందని వరదల కారణంగా ప్రభావితమైన వారిపై భారాన్ని తగ్గించడానికి, ఈ సంక్షోభం సమయంలో తమ కస్టమర్లకు సహాయపడేందుకు అవాంతరాలు లేని మద్దతును అందించడానికి కంపెనీ అనేక క్రియాశీల కార్యక్రమాలను చేపట్టిందన్నారు.

## ఎమ్మెల్యే కోళ్లకు సమస్యలు వివరించిన విశ్వబ్రాహ్మిణ సంగం సభ్యులు



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

మండలములోని విశ్వబ్రాహ్మిన సంగం సభ్యులు మంగళవారం శృంగవరపు కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారిని లక్కవరపుకోటలోని ఆమె స్వాగృహంలో మణ నాయ మర్యాదపూర్వకంగా కలిసి తమ సంగం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు వివరించారు రాబోవు రోజుల్లో ప్రభుత్వం నియమించబడే విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి ఎల్ కోట మండలం నుంచి అవకాశం కల్పించాలని తద్వారా రాజకీయంగా అలాగే ప్రభు త్వములో తమకి బాగస్వామ్యం కల్పించి భవిష్యత్తులో పార్టీ కి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరడం జరిగింది దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు అని సబ్యులు తెలిపారు ఈ మర్యాదపూర్వక భేటీలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తరిణి వెంకటరమణ ప్రధాన కార్యదర్శి పాటూరు శ్రీనివాస రావు గౌరవాధ్యక్షులు కాకినాడ అప్పలరాజు లక్కవరపుకోట విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వీరిని సురేష్ ఏపీ విశ్వబ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు విజయనగరం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు బంగారు సురేష్ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే బేబినాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి విరాళం అందజేసిన బాడంగి మండలం వాసులు



**బొబ్బిలి, సెప్టెంబర్10, మేజర్‌న్యూస్:**

బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) విజయవాడ వరద బాధితులకు విరాళాలు ఇవ్వాలని ఇచ్చిన పిలుపు కు మంచి స్పందన లభించింది.ఈ మేరకు మంగళవారం బాడంగి మండలం మల్లంపేట గ్రామ సర్పంచ్ ఆద్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కలిసి రూ25,000/- మరియు మల్లంపేట టీడీపీ నాయకులు,గజరాయునివలస ఎంపీటీసీ & లక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి అయిన శ్రీ పాలవలస రూ10,000/- ల నగదును "విజయవాడ వరద బాధితుల సహాయార్థం" తమ వంతుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్. కే.కే.రంగారావు (బేబీ నాయన)లి కి బొబ్బిలి క్యాంపు ఆఫీసులో అందజేసారు.

## రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు

**కొత్తకోట విద్యార్థినిలు ఎంపిక**



**రావికమతం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**

రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు కొత్తకోట హైస్కూల్ కు చెందిన ఇరువురు విద్యార్థులు ఎంపిక అయ్యారని ఫిజికల్ డైరెక్టర్ రామచంద్ర రెడ్డి తెలిపారు. విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లో స్టేట్ అథల్ టేక్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 16 బాలికల విభాగం పోటీలలో బంటు జనని, కొప్పుల పూజిత లు ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకున్నారని ఆయన తెలిపారు. ఈ మేరకు వీరు ఇరువురిని గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హై జంప్ పోటీలకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారని రామచంద్ర రెడ్డి తెలిపారు. తమ స్కూలుకు ఈ ఘనత తీసుకొచ్చిన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు సిబ్బంది సహచర విద్యార్థులు అభినందించారు.

## ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

**బొబ్బిలి, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) విజయవాడ వరద బాధితులకు విరాళాలు ఇవ్వాలని ఇచ్చిన పిలుపు మేరకు పలువురు దాతలు ముందుకు రావడం జరిగింది. ఈ మేరకు శ్రీ లక్ష్మీ మెడికల్ ఏజెన్సీస్ అధినేత, బొబ్బిలి మున్సిపాలిటీ టీడీపీ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు రూ50,000/- మరియు డా.గుల్ల రామ్ నరేష్ (శ్రీ రామచంద్ర హాస్పిటల్ & ఎండోస్కోపిక్ సెంటర్) రూ50,000/- ల చెక్కును "విజయవాడ వరద బాధితుల సహాయార్థం" తమ వంతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు మంగళవారం ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)కి బొబ్బిలి క్యాంపు ఆఫీసులో అందజేసారు.

## వినాయక నిమజ్జంలో ఎటువంటి అపర సుతులు జరగకూడదు

**ఎమ్మెస్సీలకు సిఐ నారాయణరావు**

**రామభద్రపురం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:**



వినాయక నిమజ్జంలో ఎటువంటి అపరసుతులు జరగకుండా ఉండేందుకు మహిళా పోలీసులు జాగ్రత్తతో ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కె నారాయణ రావు సూచించారు స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు ముఖ్యంగా నిమజ్జంలో డీజిలు పెట్టకుండా చూడాలని విద్యుత్తు వైర్లు తగలకుండా నిమజ్జనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు గ్రామాల్లో గంజాయి అక్రమ రవాణా పై కూడా నిగా పెట్టాలని తెలిపారు రోడ్డు ప్రమాదాలు మహిళలపై దాడులు ప్రజ లకు అవగాహన కల్పించాలని సూచించారు గ్రామాల్లో అపరిసుత వ్యక్తులు సంచరిస్తే వారిపై నిఘా పెట్టాలని సూచించారు గ్రామ చివర్లో ఉన్న ఇల్లు పై కూడా నిఘా ఉంచాలని సూచించారు.